తాగునీటికి ఇబ్బందులు కలగొద్దు..

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మార్చి 19: జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవో, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంత పరిధిలో 804 బోర్లు, 151 పంప్‌లు పని చేస్తున్నాయని, గ్రామీణ ప్రాంత పరిధిలో 1627 బోర్లు, 7199 పంప్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

చర్యలపై కార్యాచరణ చేయాలని స్పష్టం చేశారు. బోర్ల మరమ్మతులు, ఫ్లషింగ్‌లు చేయాలని, ప్రైవేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోవాలని అన్నారు. తాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రైవేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త బోర్ల మంజూరు విషయమై నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్, పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, జడ్పీ సీఈవో వినోద్, డీపీవో హరికిషన్, సీపీవో శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

లోకసభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో మంగళవారం పలుచోట్ల అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీజ్ చేశారు. అధికారులు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని రామన్నపేటలో రూ.19,628, దానవాయిగూడెంలో రూ.18,469, గోపాలపురంలో రూ.4,681 విలువైన అక్రమ మద్యం పట్టుకొని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

శ్రీసిద్ధివినాయక స్వామి ఆలయంలో చోరీ

మధిర, మార్చి 19: పట్టణంలోని శ్రీసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. ఆలయంలోని భక్తులు సమర్పించే కానుకల హుండీ చోరీకి గురైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హుండీలో సుమారు రూ.50 వేల వరకు చోరీకి గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై సంధ్య ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఫోరెన్సిక్ అధికారులు వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వంగ సుధాకర్‌రెడ్డి**, S/o : సాంబ శివారెడ్డి, వయస్సు : 55 సం॥లు, వృత్తి : బిజినెస్, నివాసం : ఇ.నెం. 15-11-398, V.D.O's Colony, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితి పరిధిలోని, వెంకటాపురం రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 79ఆ2, 79/ఆ4, 79/ఆ2 మరియు 79ఆ1 Approved Draft Technical Lay-Out Pattern Tentative LP No. 248392/LP/GP/202601/0001/2023, Date: 10-02-2023 దాఖలాగా Sy.nO. 79B2, 79/A4, 79/A2, 79A1 (As per ADSLR Sy.No. 79/Part) మింజుచెలి, ప్లాటు నెం. 42, విస్తీర్ణం : 200-00 చ॥గ॥ మరియు ప్లాట్ నె. 43, విస్తీర్ణం : 200-00 చ॥గ॥ వెరశి ఏకఖండముగా గల మొత్తం విస్తీర్ణం : 400-00 చ॥గ॥ = 334-44 చ॥మీ॥. **దాక్యుమెంట్ నెం. 3361/2023** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** ప్లాటు నెం. 41 & 40, **పడమర :** 30' వెడల్పు గల ప్రహాజుడు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం. 44, **దక్షిణం :** ఇతరుల ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అంబటి సుబ్బారావు**, S/o : **వెంకటేశ్వర్లు**, వయస్సు : 45 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇ.నెం. 1-87, మద్దులపల్లి గ్రామము, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రూరల్ రెవిన్యూ మండల పరిధిలోని, పెద్దతండ గ్రామ పంచాయితీ పరిధిలోని, ఏదులాపురం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 182 మిం.లే., నివేశన ఖాళీ స్థల ప్లాట్ నెం. 4, విస్తీర్ణం : 432-50 చ॥గ॥ లేక తత్సమానం : 361.22 చ॥మీ॥. **దాక్యుమెంట్ నెం. 11192/2021** గల విక్రయస్థికి సరిహద్దులు : **తూర్పు :** జి.యస్.ప్రతాప్‌రెడ్డి గారి ఖాళీ స్థలము, **పడమర :** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** కొల్లి సత్యనారాయణ గారి ప్లాట్ నెం.5, **దక్షిణం :** యం.జగన్ మోహన్‌రావు గారి ప్లాట్ నెం.3.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మోదుగు నవీన్ కుమార్**, S/o : **ఆదామ్**, వయస్సు : 32 సం॥లు, నివాసం : సిరిపురం గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ సిరిపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని సిరిపురం గ్రామము నందు గల ఇ.నెం. 9-22గ గల గృహములో ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 327లు, ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 225లు, కరెంటు మీటరు, నీటిపంపు యుక్తముగా గల మొత్తం విస్తీర్ణం : చ॥గ॥ 242లు, **దాక్యుమెంట్ నెం. 2464/2023** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** మోదుగు వెంకన్న గారి ఇల్లు, **ఉత్తరం :** కనకపూడి ఏసురత్నం గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
HOUSE FOR SALE
★పాత పాల్వంచ మెయిన్ రోడ్డుకు దగ్గరలో 480 చ॥గ॥లలో డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు, స్థలం, తూర్పు ఫేసింగ్, రిజిస్ట్రేషన్ కలిగినది అమ్మకమునకు కలదు.
వివరాలకు సంప్ర॥ 9849419886
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థినికి సైకిల్ వితరణ

వేంసూరు, మార్చి19 : మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి, అల్లుడు సతీష్‌రెడ్డి సౌజన్యంతో కందుకూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కోటపర్తి రిషితకు రూ.7200 విలువైన సైకిల్‌ను మంగళవారం వితరణగా అందజేశారు. హెచ్ఎం బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ 'రాయల'కు సన్మానం


కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న న్యూవిజన్ ప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 19: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన రాయల నాగేశ్వరరావును మంగళవారం న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్, శ్రీమంతా గ్రూప్స్ చైర్మన్ పుసులూరి నరేందర్ కలిసి సన్మానించారు. కార్యక్రమంలో తాళ్ళూరి కోటేశ్వరరావు, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధరావత్ మంగ** W/o : **రామూర్తి**, వయస్సు : 47సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం.10-13, మంగలిబండ తండ గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, కాకరవాయి రెవిన్యూ గ్రామములోని మంగలిబండ తండ గ్రామపంచాయితీ పరిధిలోని, మంగలితండ గ్రామకంఠం నందు గల ఆసెస్మెంట్ నెం.17 గల H.No.1-17, విస్తీర్ణం : 303-19చ॥గ॥ లేక తత్సమానం 253-50 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న RCC Roof house నిర్మాణ వైశాల్యం 499-56 చ॥అ॥, ACC Sheet House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 35-00 చ॥అ॥ **దాక్యుమెంట్ నెం.545/2024**, మరియు అందు గల శానిటరీ, ఎల్క్ట్రికల్ ఫిట్టింగ్స్ సమస్త ఫిక్చర్స్ సహితముగా గల ఈ దాన స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు :** గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర :** డి.భద్రు గారి ఖాళీ స్థలము, **ఉత్తరం :** డి.బుద్ద గారి ఇల్లు, **దక్షిణము :** డి. రామైాజి గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధరావత్ తార** W/o : **కృష్ణ**, వయస్సు : 72సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం.10-35, మంగలిబండ తండ గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం రెవిన్యూ మండలం, ఈర్లపూడి బద్యా తండ గ్రామపంచాయితీ పరిధిలోని, బద్యాతండ గ్రామము నందు గల RCC Roof House, భాళీ స్థల యుక్తముగా గ్రామకంఠ పరిధిలో గల గ్రామపంచాయితీ H.No.1-24 (Assessment :24), **దాక్యుమెంట్ నెం.793/2024**, నకు చెందిన భాళీ స్థల విస్తీర్ణము : 222-08 చ॥గ॥ = 185-68 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యం RCC Roof House 320.98 Sq Fts & RCC Roof Toilet : 42.57 Sq.Fts మరియు అందు గల సమస్త ఫిక్చర్స్ ఎల్క్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** Gramapanchayath Road, **పడమర :** House of Guguoth Bheena, **ఉత్తరం :** House of Bhukya Sreenu, **దక్షిణము :** House of Bhukya Babuna.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు

మామిళ్లగూడెం, మార్చి 19: నగరంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం ఉదయం ఖమ్మం టూటౌన్ పోలీస్‌లు రాపర్తినగర్ ప్రాంతంలోని రైల్వేఅండర్ బ్రిడ్జి కింద తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు యువకులను గుర్తించి వారిని విచారించడంతో వారి వద్ద గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. దానవాయిగూడేనికి చెందిన నిందితులు శీలం రవి, పెండ్రా వరుణ్, ఇగావే శ్రావణ్, దోతుల సాయి రాఘవేంద్ర కొంతకాలంగా గంజాయి వినియోగించడంతో పాటు విక్రయిస్తున్నారు. వీరిలో శీలం రవి, పెండ్రా వరుణ్ ఇద్దరూ వారం రోజుల క్రితం సీలేరు నుంచి గంజాయి తీసుకొచ్చారు. 100 గ్రాముల వరకు వినియోగించిన నిందితులు వారి వద్ద మిగిలిన గంజాయిని పొట్లాలుగా కట్టి విక్రయించేందుకు

నిందితులను చూపుతున్న పోలీసులు

ప్రయత్నిస్తున్నారు. ఈ సమయంలో తనిఖీలు నిర్వహించడంతో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు 10 వేల విలువ గల 400 గ్రాముల ఎండు గంజాయి, 4 సెల్ ఫోన్లను స్వాధీన పర్చుకున్నామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండో పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపారు.

మధ్యాహ్న భోజనం లేక విద్యార్థుల ఇక్కట్లు

తిరుమలాయపాలెం, మార్చి 19: తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో టెన్త్ పరీక్షలు జరుగుతుండడంతో మధ్యాహ్న భోజనం వండకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటించారని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. మంగళవారం పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులతో మాట్లాడిడారు. స్కూల్ ఆవరణలో వంట చేయవద్దని ఇన్విజిలేటర్లు చెప్పడంతో సాయంత్రం 3 గంటల వరకు వంట చేయలేదన్నారు. ఈ విషయమై విద్యాశాఖాధికారులను వివరణ కోరగా విద్యాశాఖ కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షలు జరుగుతున్న పాఠశాలల్లో వంట చేయలేదని చెబుతున్నారని పేర్కొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కొమ్ము శ్రీను

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికృష్ణ, నరేందర్, కొమ్ము నాగేశ్వరావు, వల్లపు కొటయ్య పాల్గొన్నారు.

మోదీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి

ఖమ్మం రూరల్, మార్చి 19: ప్రధాని మోదీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మహిళా లోకం పోరాడాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి పిలుపునిచ్చారు. మండలంలోని కాచిరాజుగూడెంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ పాలేరు డివిజన్ కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. వసుమతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శిరోమణి మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళల హక్కుల కోసం, సమానత్వ సాధన కోసం, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నారీ శక్తి, నారీ గౌరవం అని చెప్పి మరుక్షణమే గుజరాత్ మారణ హోమం బాధితురాలైన బిల్కిస్ బానో అత్యాచార నిందితులను, చట్టాన్ని మానవత విలువలను గాలికి వదిలేసారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఝాన్సీలక్ష్మి, ఆవుల మంగతాయి, పీ శోభ, బందెల లలిత, సత్యావతి, సైదమ్మ, రాంబాయి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నాలుగు మెడికల్ ఏజెన్సీలు సీజ్

ఖమ్మం సిటీ, మార్చి 19: నగరంలో డ్రగ్ మాఫియాపై సంబంధిత అధికారులు కొరడా ఝుళిపించారు. నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారికి సైతం మందులు సరఫరా చేస్తున్నారన్న కారణంతో మంగళవారం పలు మెడికల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సీజ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్ఎంపీలకు, ఎలాంటి లైసెన్స్ లేని వారికి కొన్ని ఏజెన్సీలు అక్రమంగా మందులు సరఫరా చేస్తున్నాయి. సమాచారం అందుకున్న ఔషధ నియంత్రణ శాఖ ఏడీ ప్రసాద్ ఇటీవల నగరంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఖమ్మంలోని శ్రీ బాలాజీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, గోపి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అండ్ సర్జికల్స్ ఏజెన్సీ, శ్రీ ఏటీఎం మెడికల్ ఏజెన్సీ, శ్రీ వాసవీ మెడికల్ ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించిన రికార్డులను స్వాదీనం చేసుకుని విచారించారు. ఆయా ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా మందులు సరఫరా చేస్తున్నాయని నిర్ధారణ కావడంతో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

హ్యాండ్ బాల్ రిఫరీగా వరికూటి మోహన్

ఖమ్మం సిటీ/ఎర్రుపాలెం, మార్చి 19: జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ రెఫరీగా వరికూటి మోహన్ నియమితులయ్యారు. ఈ నెల 27వరకు మధ్యప్రదేశ్‌లో జరుగబోతున్న 45వ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆయన న్యాయ నిర్ణేతగా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని హ్యాండ్ బాల్ పెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ, తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్‌కుమార్, రాష్ట్ర రిఫరీ బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు. 20 సంవత్సరాలుగా పలు టోర్నీలకు, జాతీయ స్థాయి పోలీసు టోర్నీలకు ఆయన రిఫరీగా వ్యవహరించి ఉత్తమ అవార్డులు పొందారు. జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల రిఫరీగా ఎంపికైన వరికూటి మోహన్‌ను జిల్లా సీనియర్ క్రీడాకారులు, అసోసియేషన్ ప్రతినిధులు, పే బ్యాక్ సొసైటీ సభ్యులు జంగా లక్ష్మణరావు, కనకయ్య, జైపాల్, శ్రీనివాసరావు, వేణుగోపాలరావు అభినందించారు.

అదుపు తప్పి డీసీఎం బోల్తా

సత్తుపల్లి రూరల్, మార్చి 19: సత్తుపల్లి శివారులోని తమ్మిలేరు వాగులోకి ఓ వ్యాన్ దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు డ్రైవర్‌తో ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి కెమికల్ లోడ్‌తో బయల్దేరిన వాహనం మంగళవారం తెల్లవారుజామున అదుపు తప్పి రైలింగ్‌ను ఢీకొట్టి తమ్మిలేరు వాగులోకి దూసుకెళ్లి పడిపోయింది. అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా క్యాబిన్ నుంచి బయటకు దూకి ప్రాణాలు దక్కించుకున్నాడు. డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వ్యాన్‌ను బయటకు తీయించేందుకు చర్యలు చేపట్టారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

చింతకాని, మార్చి 19: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వందనం గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... వందనం గ్రామానికి చెందిన అమరోజు వీరారెడ్డి (50) మూడు రోజులనుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా కనపడలేదు. గ్రామ సమీపంలోని గంగమ్మగుడి చెరువు వద్దకు వెళ్లి చూడగా నీటమునిగి మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

మొబైల్ షాపులో చోరీ

వైరాటౌన్, మార్చి 19 : వైరా ఏసీపీ కార్యాలయం సమీపంలోని దక్ష మొబైల్ షాపులో దొంగలు పడి సెల్‌ఫోన్‌లు, మొబైల్ మెటీరియల్స్, రూ.20 వేలు ఎత్తుకెళ్లారు. బ్రాహ్మణపల్లి కాలనీకి చెందిన రామకృష్ణ మొబైల్ షాపు, ఇంటర్నెట్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి సమయంలో షాపు వెనక భాగంలోని డోర్ పగులగొట్టి దొంగలు లోపలికి చొరబడ్డారు. చోరీ సొత్తు విలువ రూ.లక్ష ఉంటుందని రామకృష్ణ తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించారు. వేలిముద్ర నిపుణులు వేలిముద్రలను సేకరించారు.

ఇస్లావత్‌తండాలో మద్యం పట్టివేత

తిరుమలాయపాలెం, మార్చి 19: మండలంలోని ఇస్లావత్‌తండాలో మంగళవారం అక్రమ మద్యం విక్రయలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై గిరిధర్‌రెడ్డి, ఏఎస్సై రాఘవయ్య ఆధ్వర్యంలో ఇస్లావత్ పార్వతి, రాము ఇళ్లలో సోదాలు చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 18 మద్యం క్వార్టర్లు, 3 బీర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బోనకల్లు, మార్చి19 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. రాయన్నపేట గ్రామానికి చెందిన మందా సురేందర్‌కు చెందిన ట్రాక్టర్లు ఒక